


## ఇస్రో శాస్త్రవేత్తలకు శ్రీసిటీ ఎండి అభినందనలు



ప్రజాశక్తి - వరదయ్యపాలెం

ఎస్ఎస్ఎల్వి-డి2 రాకెట్ ప్రయోగం విజయవంతం అయినందుకు శ్రీసిటీ వ్యవస్థాపక నిర్వాహక సంచాలకులు డా. రవీంద్ర సన్నారెడ్డి హర్షం వెలిబుచ్చారు. ఈ ప్రయోగం ద్వారా ఈఓఎస్-07తో పాటు అమెరికాకు చెందిన జానుస్-1, భారత దేశ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఆజాదిశాట్-2 సూక్ష్మ ఉపగ్రహాలను నిర్దేశ కక్ష్యలలోకి పంపడంలో విజయం సాధించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అధ్యక్షులు ఎస్. సోమనాథ్‌కు, షార్ డైరెక్టర్ ఏ. రాజరాజన్ కు, షార్ శాస్త్రవేత్తలకు అలాగే ఇతర ఉద్యోగస్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఎస్.ఎస్.ఎల్.వి విజయాన్ని ఇస్రో యొక్క వాణిజ్య ప్రయోగాల పరంపరలో ఒక పెద్ద ముందడుగు అని పేర్కొన్నారు.

అప్పు తీర్చలేదని...

# రోటోవేటర్‌తో వేరుశనగ పంట ధ్వంసం

### చిట్టత్తూరులో వ్యాపారి దౌర్జన్యం / గుండెలు బాదుకుంటున్న రైతు

ప్రజాశక్తి-తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం చిట్టత్తూరు గ్రామంలో పది రోజుల్లో చేతికి వచ్చే ఐదు ఎకరాల విస్తీర్ణంలో సాగుచేసిన వేరుశనగ పంటను గురువారం రాత్రి ఓ వ్యాపారి ఓ రాజకీయ పార్టీ నేతల అండతో దౌర్జన్యంగా ట్రాక్టర్లతో దున్నేయించారు. పంట ఇంటికి చేరే సమయంలో వ్యాపారి ఇలా చేయడంతో బాధిత రైతు గుండెలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. రైతులకు, వ్యాపారులకు మధ్య ఆర్థిక లావాదేవీలు ఉండటం సహజమేనని... అప్పు పేరుతో ఇలా పంట ధ్వంసం చేయడం ఎంతవరకు న్యాయమని చిట్టత్తూరు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

తొట్టంబేడు మండలం చిట్టత్తూరుకు చెందిన మురళీకష్ణారెడ్డి, ఉమాదేవి దంపతులకు అదే గ్రామ రెవిన్యూ పరిధిలో తెల్లరాళ్లమిట్ట సమీపంలో సర్వే నంబరు:411-1లో 4ఎకరాలు, సర్వే నంబరు:414-1లో 0.95ఎకరాలు భూమి ఉంది. ఈ నేలలో వీరు రెండు నెలల కిందట వేరుశనగ పంట సాగు చేశారు. ఈ పంట పది రోజుల్లో కోత కోయాల్సి ఉంది. ఇదిలా ఉండగా మురళీకష్ణారెడ్డి తన కుటుంబ, వ్యవసాయ అవసరాల కోసం శ్రీకాళహస్తికి చెందిన ఓ వ్యాపారి వద్ద కొంత మొత్తం అప్పు తీసుకున్నారు. ఈ అప్పు కూడా చాలా వరకు చెల్లించారు. ఇంకా కొంత అప్పు చెల్లించాల్సి ఉంది. మురళీకష్ణారెడ్డి అప్పు తీసుకున్న సమయంలో సదరు వ్యాపారికి ప్రామిసరీ నోటు రాయించారు. ఈ భూమిని తాకట్టు పెట్టారు. దీనిని



ఆధారంగా చేసుకుని మురళీకష్ణారెడ్డి భూమిని ఎలాగైనా కాజేయాలని సదరు వ్యాపారి కుట్ర పన్నారు. గతంలో కూడా ఈ భూమిలో వేసిన పంటను ఈ వ్యాపారి ఓ రాజకీయ పార్టీ అండతో దౌర్జన్యంగా ధ్వంసం చేశారు. అప్పట్లో ఈ ఘటన వివాదమైంది. ఇరువర్గాల వారు కేసులు పెట్టుకున్నారు. ఈ భూమి వివాదం ప్రస్తుతం న్యాయస్థానంలో ఉంది. ఇలా ఉండగా సదరు వ్యాపారి తనకు ఉన్న రాజకీయ పలుకుబడితో మురళీకష్ణారెడ్డి కుటుంబ సభ్యుల పేరున ఉన్న ఈ భూమిని ఎలాగైనా ఆన్ లైన్ నుంచి తొలగించాలని ప్రయత్నం చేశారు. ఈ కేసు న్యాయస్థానంలో ఉన్నందున అది వీలు కాలేదు. మురళీకష్ణారెడ్డి కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూమి తనకు దక్కక పోవడంతో అతనికి ఎలాగైనా నష్టం చేయాలని ఈ వ్యాపారి పథకం రచించారు. ఇందులో భాగంగా గురువారం రాత్రి పొద్దు పోయాక అందరూ గాఢ నిద్రలో ఉన్న సమయంలో కొంతమంది అనుచరులతో ట్రాకర్లు తీసుకెళ్లి రోటోవేటర్ల సాయంతో మురళీకష్ణారెడ్డికి చెందిన ఐదు ఎకరాల వేరుశనగ పంట దున్నేయించి ధ్వంసం చేసి వచ్చేశారు. శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లిన మురళీకష్ణారెడ్డి ఇది చూసి భోరున విలపించాడు. పది రోజుల్లో చేతికి వచ్చే పంటను ధ్వంసం చేయడంతో తాను రూ.లక్షల్లో నష్ట పోవాల్సి వచ్చిందని ఆయన కన్నీటి పర్యంతమయ్యాడు. వేరుశనగ పంట ధ్వంసం చేయడాన్ని చిట్టత్తూరు గ్రామ రైతులు అందరూ ఖండించారు. ఈ ఘటనపై బాధితుడు మురళీకష్ణారెడ్డి తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రైతు పొలం దున్నేసింది వాస్తవమేనని తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

**బాధ్యులపై చర్యలు తీసుకోండి: బొజ్జల బృందమ్మ**

తొట్టంబేడు మండలం చిట్టత్తూరులో మురళీకష్ణారెడ్డికి చెందిన భూమిలో వేరుశనగ పంట ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బొజ్జల బృందమ్మ డిమాండు చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడారు. రైతులు కష్టపడి పండించిన పంటను రాజకీయాలతో ఇలా ధ్వంసం చేయడం ఎంత వరకు న్యాయమని ఆమె ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే న్యాయపరంగా చూసుకోవాలే తప్ప ఇలా దౌర్జన్యాలు చేయడం మంచిది కాదన్నారు. అధికారులు వెంటనే స్పందించి మురళీకష్ణారెడ్డి కుటుంబానికి న్యాయం చేయాలని బొజ్జల బందమ్మ డిమాండు చేశారు. ట్రాక్టర్లతో దున్నేసిన పొలాన్ని టిడిపి నాయకులు గాలి చలపతినాయుడు, గాలి మురళీనాయుడు పరిశీలించారు.

# ఏర్పాట్లలో అధికారులు బిజిబిజి

### 16న ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజవర్గ, స్థానిక సంస్థల నియోజవర్గం నుండీ శాసనమండలికి భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మేరకు ఎన్నికల ప్రకియ సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లతో ఎన్నిక సంఘం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 16వ తేది నోటిఫికేషన్ విడుదల కానుంది. 23వ తేది నామినేషన్లకు చివరి తేది. మార్చి 13వ తేదీ పోలింగ్, ఓట్లు లెక్కింపు మార్చి 16వ తేది చేపట్టనున్నారు. చిత్తూరు జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 51 పోలింగ్ కేంద్రాల పరిధిలో 54,237 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి 33 పోలింగ్ కేంద్రాల పరిధిలో 3,545 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారు. మార్చి 13న ఎంఎల్‌సి పోలింగ్ నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ కేంద్రాల అనుకూలమైన ప్రదేశాలను జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్ఒ రాజశేఖర్ శుక్రవారం పరిశీలించారు. జిల్లా కేంద్రమైన చిత్తూరులో ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వద్ద ఉన్న భారత ఆహార సంస్థ ( ఎఫ్‌సిఐ) గోడౌన్, తిరుపతి - చిత్తూరు రోడ్డులోని ఆర్‌విఎస్ ఇంజనీరింగ్ కళాశాల, అపోలో మెడికల్ కళాశాలను శుక్రవారం జేసి, డిఆర్ఒ, ఆర్‌డిఒ రేణుక, చిత్తూరు తాహశీల్దార్ పర్వాతి పరిశీలించారు.



ఎఫ్‌సిఐ గోడౌన్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

# కేంద్ర బడ్జెట్‌పై 22- 28 తేదీల్లో నిరసనలు : సిపిఎం

**చిత్తూరు అర్బన్:** రాజధాని, ప్రత్యేక హెూదా, విభజన హామీల విషయంలో బిజెపి రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేసిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోను, కేంద్రంలోను బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్దయెత్తున ఫిబ్రవరి 22 నుండి 28 వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థి, యువజన సంఘాలు బస్సు యాత్ర నిర్వహించిన తరువాత ప్రత్యేక హెూదాపై మరలా చర్చ ప్రారంభమైందని, రాష్ట్ర హక్కులను సాధించేంతవరకు పోరాటం సాగించాలని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి, టిడిపిలు దీనిపై నోరెత్తడంలేదన్నారు. అదానీ అవినీతి కుంభకోణం నుండి ప్రజల దష్టిని ప్రక్కదారి పట్టించేందుకు 'కౌ హగ్' పేరుతో భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు బిజెపి కొత్తగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిందని, మతోన్మాద కార్యకలాపాలను ప్రమాదకర స్థాయికి తీసుకెళుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాకుండా నిరోధించేందుకు వామపక్ష ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు ఫిబ్రవరి 22 నుండి 28 వరకు ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కె.సురేంద్రన్ పాల్గొన్నారు.

# మార్చి 15నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

మార్చి 15 నుండీ ఏప్రిల్ 4వ తేది వరకు ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరపు పబ్లిక్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు డిఆర్ఒ రాజశేఖర్ తెలిపారు. ఈనెల 20 నుండి మార్చి 7 వరకు ఒకేషనల్ కోర్సుల మొదటి, రెండవ సంవత్సరపు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ,ఈనెల 26 నుండి మార్చి 7వ తేదీ వరకు ఇంటర్మీ డియట్ రెండవ సంవత్సరం ప్రాక్టికల్స్ పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికార్లను డిఆర్ఒ ఆదేశించారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ నందు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆర్ ఐ ఓ రమేష్ ,ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వ హించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, వైద్య సిబ్బంది అందు బాటులో ఉండాలని తెలిపారు. ఒకేషనల్ కోర్సులకు సంబంధించి ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న 7,079 (మొదటి సంవత్స రం విద్యార్థులు 3,563, రెండవ సంవత్సరం విద్యార్థులు3,516 మంది) విద్యార్థులకు ప్రాక్టి కల్స్ నిర్వహణ 58 కాలేజీలలో నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఇం టర్మీడియట్ చదువు తున్న రెండో సంవత్సరపు 25,031 మంది విద్యార్థులకు 240 కాలేజీల లో ప్రాక్టికల్స్ పరీక్షల నిర్వహణ చేయ నున్నట్లు ఆర్ ఐ ఓ వివరించారు.. ఈ సమావేశంలో డీఈఓ విజయేంద్ర రావు, డివైఇఓ దయానంద రాజు, ట్రాన్స్కో డి ఈ శేషాద్రి రెడ్డి పాల్గొన్నారు.



# పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి: సీడీఎంఎ

**చిత్తూరుఅర్బన్** : నగర, పురపాలక సంఘాల పరిధిలో పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రవీణ్ కుమార్ నగర, పురపాలక కమిషనర్లు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం విజయవాడ నుంచి ఆయన వీడియో సమావేశం ద్వారా నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, నీటి, ఖాళీ స్థలాలు, ట్రేడ్ లైసెన్సులు, సైన్ బోర్డ్ పన్నుల వసూళ్లపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. "క్లాప్" కార్యక్రమం అమలులో భాగంగా యూజర్ చార్జీల వసూళ్ల శాతం పెంచాలని ఆదేశించారు. రీ సర్వే పకడ్బందీగా.. పొరపాట్లకు తావులేకుండా చేయించాలన్నారు. సమావేశంలో కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... రీ సర్వే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకున్నామని, శిక్షణా తరగతులు నిర్వహించామన్నారు. పన్ను వసూళ్లకు సంబంధించి పురోగతిని వివరించారు. సమావేశంలో ఎంహెచ్వో డా.లోకేష్, ఎంఈ ధనలక్ష్మీ, ఏసీబీ రామకష్ణుడు, సీఎం గోపి పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం : జేసీ

**చిత్తూరుఅర్బన్** : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించుట చట్ట రీత్యా నేరమని, ఈ చట్టాన్ని అతిక్రమించే వారి పై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మల్టి మెంబరు అప్రోప్రియేట్ అథారిటి, జిల్లా అడ్వైజరి కమిటి మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి డి ఎం అండ్ హెచ్ ఓ (పిసిపిఎన్‌డిటి ) సెక్రటరి డా.ఎన్.రాజశేఖర్, జిల్లా నోడల్ అధికారి డా.పి.రవిరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జేసి మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలా అతిక్రమించే వారి పై చట్ట రీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో పిసిపిఎన్‌డిటి ని సమర్థవంతంగా అమలు పరచాలని, అడ బిడ్డ లని రక్షించాలని తెలిపారు. స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో బాల్యవివాహాలు జరగకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ జిల్లాలో 65 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలోని నాలుగు డివిజన్ల పరిధిలో ప్రత్యేక అధికారుల ద్వారా బందాలను ఏర్పాటు చేసి నిర్దేశించబడిన ప్రణాళికల ప్రకారము స్కానింగ్ కేంద్రాలపై తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో ఐ సి డి ఎస్ పీడీ నాగ శైలజ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డా.హరినాద రెడ్డి, డా.సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న అధికార పార్టీ

**చిత్తూరుఅర్బన్:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ నేతలపై దాడులకు తెగబడుతోందని తెలుగుదేశం వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు సునీల్, నాయకులు హిమగిరినాయుడు, మధుసూదన్‌రావు, గుణశేఖర్‌లు అధికార పార్టీ ఆగడాలపై మండిపడ్డారు. శుక్రవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్య వైశ్యులను అవమాన పరిచేలా ప్రవర్తిస్తున్నారని దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంతో కీలకపాత్ర గాంధీ ప్రోషించారని ప్రత్యేక ఆంధ్ర కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రకు వచ్చిన తమ రాష్ట్ర అధ్యక్షులు రమేష్‌పై సబ్ ఇన్స్‌పెక్టర్ చేయిచేసుకోవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, యూనిఫాం వదలి వైకాపా కండువాలు కప్పుకోవాలన్నారు. అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తున్న కొందరు పోలీసులు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించాలి : డిఆర్ఒ

**చిత్తూరుఅర్బన్:** వెట్టి చాకిరి లో చిక్కుతున్న వారిని గుర్తించి విముక్తి కల్పించడం ధ్యేయంగా కార్మిక శాఖ, సంబంధిత శాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధి కారి ఎన్. రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ వద్ద గల సమావేశం మంది రంలో వెట్టిచాకిరి వ్యవస్థపై అవగాహన కార్యక్రమము నకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల లో ప్రతినిదులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడు తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 9 నుండి 15 వరకు ఆఫరేషన్ స్వీజ" అనే పేరుతో వారోత్పవాలు నిర్వ హించాలన్నారు. ఈ కార్యక్రమములో సంబంధిత శాఖలు ఒక బందం గా ఏర్పడి పెట్టి చాకిరి విధానం నిర్మూలన చట్టం 1976 ప్రకారం జైలు శిక్ష మరియు జరిమానా విధించ బడినని, కనీస వేతనం కంటే మరిం త తక్కువ మొత్తం లో వేతనం ఇవ్వడం చర్యలకు పాల్పడే యజమానులపై రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖలో కఠినమైన చర్యలు కలవని అవగాహన పెంచాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా ఇంచార్జ్ అధికారి, సహాయ కార్మిక కమిషనర్ ఓంకార్ రావు, సహాయ కార్మిక అధికారులైన మధు బాబు, జగ దీష్ పాల్గొ న్నారు.

## డ్రగ్స్ రహిత జిల్లాగా కృషి చేద్దాం: డిఆర్ఓ

**చిత్తూరుఅర్బన్** : డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దా మని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్. రాజ శేఖర్ పేర్కొన్నారు.. శుక్రవారం డిఆర్ఓ ఛాంబర్ నందు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వ ర్యంలో డిఆర్ఓ, జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి తో కలిసి విద్యా శాఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు కు తీసు కోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖల తో సమన్వయ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ముఖ్యంగా యువత దేశాభివద్ధి లో భాగస్వామ్యం కావాలని, అలా కా కుండా కొంత మంది యువత మత్తు పదా ర్థాలకు బానిస అయి వారి జీవితాలను చెడు మార్గం లోనికి తీసుకొని వెళ్లడం జరుగుతున్నదని, దీని నుండి యువత ను కాపాడేందుకు అన్ని శాఖల సం బంధింత అధికా రులు కషి చేయా లన్నారు. కాలేజీ లలో విద్యను అభ్యసించే యువత డ్రగ్స్ బారిన పడ కుండా ప్రతిప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో యాజమాన్యం పర్య వేక్షణ ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డి ఎస్ ఎఫ్ ఓ మదన్ మోహన్ రావ్,ఐ సి డి ఎస్ పిడి నాగ శైలజా, సోషల్ వెల్ఫేర్ డి డి రాజేశ్వరి పాల్గొన్నారు.

## గ్రంథాలయ సెస్స్ వసూళ్లపై దృష్టి పెట్టండి


**చిత్తూరుఅర్బన్:** గ్రంథాలయ నిర్వహణ కోసం సెస్స్ వసూళ్లపై దృష్టి సారించాలని గ్రంథాలయ ఛైర్మెన్ మధుబాల అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ సిబ్బందితో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహణ, పుస్తకాల కొనుగోలు, ఫర్నిచర్, సిబ్బంది జీత భత్యాలు వంటి ఖర్చులపై అంచనాలు తయారు చేసి బడ్జట్ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

## ఆదాని ఆస్తులు జప్తు చేయాలి

**చిత్తూరుఅర్బన్:** ఆదాని ఆస్తులను జప్తు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక స్టేట్ బ్యాంకు ఎదుట సిపిఐ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రైతులకు రెట్టింపు ఆదాయం కల్పిస్తానని, చదువుకున్న నిరుద్యోగుల యువతకు సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగం కల్పిస్తామని బయటి దేశం లో ఉన్న బ్లాక్ మనీ తీసుకొచ్చి ఒక్కొక్కరి ఖాతాలో 15 లక్షలు వేస్తానని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఏమీ చేయలేదన్నారు. అదానీ ఆస్తులను జప్తు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోపినాథ్, మణి, దాసరి చంద్ర, విజయగౌరి పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా : డిఐజి

**చిత్తూరుఅర్బన్:** రానున్న రోజుల్లో స్పెషల్ బ్రాంచ్ విభాగం సమర్థవంతంగా పనిచేసి ముందస్తు సమాచారం అందించాలని, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవి ప్రకాష్ శుక్రవారం నిర్వహించిన టెలి కాన్ఫెరెన్స్‌లో పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. శుక్రవారం టెలికాన్ఫెరెన్స్‌లో డిఐజి మాట్లాడుతూ ఈనెల 11 వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో అందరూ సమన్వయంతో పని చేసి, రాజీ మార్గం ప్రాధాన్యతను ఇరు వర్గాల వారికి తెలియజేసి ఎక్కువ కేసులను పరిష్కారం అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో చిత్తూరు, తిరుపతి జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులు ఆయా పోలీసు కార్యాలయాలు/పోలీసు స్టేషన్ల సిబ్బది పాల్గొన్నారు.





# నాగలి పట్టిన నారా లోకేష్

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం (చిత్తూరు జిల్లా)

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర 15వ రోజు పంట పొలాల్లో సాగింది. కమ్మకండ్రిగలో కన్నయ్యకు చెందిన పొలంలో ఎద్దుల మడకతో పొలాన్ని నారా లోకేష్ రైతులతో కలిసి దుక్కిదున్నారు. అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఎగువకండ్రిగ గ్రామంలో బెల్లం గానుగ దగ్గరకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బెల్లం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. శుక్రవారం సభల్లోనూ మైక్ అనుమతి లేకపోయినా యాత్ర కొనసాగింది.

శుక్రవారం ఉదయం చిత్తూరు జిల్లా ఎస్ఆర్‌పురం మండలంలోని ఎగువ కమ్మకండ్రిగ పంచాయతీ కమ్మకండ్రిగ గ్రామంలో యువగళం పాదయాత్రను ప్రారంభించారు. రాణిపురం, ఎగువ కమ్మకండ్రిగ, పుల్లూరు, కాపుకండ్రిగ, పద్మాపురం, ఆర్ఆర్‌పురం, ఎఎంపురం, సింధు రాజపురం వరకు 16 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఎస్ఆర్‌పురం మండలంలో నారా లోకేష్ ప్రసంగించడానికి పోలీసులు అనుమతించలేదు. అయినా ప్రతి గ్రామంలోనూ ఆయన గళాన్ని వినిపించారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చారు. దారిపొడవునా పూలవర్షం కురిసింది. పుత్తూరు గ్రామ పంచాయతీ కాపుకండ్రిగ గ్రామంలో ఎస్సీ సామాజికవర్గం యువతీ యువకులతో ముఖాముఖి నిర్వహించారు. దళితులు ఎదుర్కొంటున్న ఎస్సీ కార్పొరేషన్ నిధులు, బ్యాక్‌లాగ్‌పోస్టులు, రైతుల సమస్యలను దళితులు నారా లోకేష్‌కు విన్నవించారు. టిడిపి అధికారంలోకి రాగానే సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాన్ని చూపిస్తామన్నారు. ఇప్పటివరకూ 169.5 కిలోమీటర్లు యాత్ర సాగింది. శుక్రవారం రాత్రి ఎస్ఆర్‌పురం హనుమాన్ టెంపుల్ వద్ద ప్రముఖులతో సమావేశమై, విడిది కేంద్రంలో బస చేయనున్నారు.

**యువగళాన్ని అడ్డుకోలేరు**

**చిత్తూరుఅర్బన్:** అధికార పార్టీ అగడాలను ఎండగడుతూ ప్రజా సంక్షేమం కోసం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డకుంలు సృష్టించినా అడ్డుకోలేరని తెలుగు మహిళా నాయకురాలు, మాజి కార్పొరేటర్ రాణి అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ పోలీసులను అడ్డం పెట్టుకొని లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం రాజ్యాంగ విర్దుమన్నారు. తమ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో పాదయాత్రకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. పోలీసు ఏకపక్షంగా వ్యవహరిస్తూ అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.

# కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ సాయం 25వేలు

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్

గురువారం యువగళం పాదయాత్రలో విధుల నిర్వహిస్తూ గుండెనొప్పితో కానిస్టేబుల్ రమేష్ మరణించాడు. శుక్రవారం మృతుడు రమేష్ స్వగ్రామం యాదమరి మండలం కూచంపల్లెలో పోలీసు లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తి నివాళి అర్పించి తక్షణ సాయం ( క్రిమేషణ్ ఫండ్ ) రూ.25వేలను రమేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆర్మ్ రిజర్వు పోలీసులచే గార్డ్ ఆఫ్ హానర్ ఇస్తూ అంత్యక్రియలు నిర్వహించారు. కుటుంబంతో మాట్లాడుతూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటామని డిఎస్పి తెలిపారు.

**రమేష్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం**

యువగళం పాదయాత్రలో విధులు నిర్వహిస్తూ గుండె నొప్పితో మరణించిన కానిస్టేబుల్ రమేష్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం నుండీ అందాల్సిన సంక్షేమ ప్రయోజనాల్లో భాగంగా రూ. 50 లక్షలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం త్వరితగతిన ఇవ్వనున్నట్లు జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రటనలో తెలిపారు.



# 'వినరో భాగ్యం విష్ణుకథ' వినోదభరిత సినిమా : నటుడు తేజారెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

తాను ఓ ముఖ్య పాత్రలో నటించిన వినరోభాగ్యం విష్ణకథ చిత్రం అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటుందని చిత్తూరు కుర్రాడు తేజారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నటుడు తేజారెడ్డి మాట్లాడుతూ మొట్ట మొదటి సారిగా తన యూట్యూబ్ ఛానల్ వీడియోను చూసి పెద్ద బ్యానర్‌లో అవకాశం లభించడం తనకు అదృష్టమన్నారు. తిరుపతిలో 50 శాతం షూటింగ్ పూర్తి చేసినట్లు చెప్పారు. సునిల్ అబ్బవరం హీరోగా నటించిన సినిమాలో హిరో సపోర్టింగ్ కెరెక్టర్ చేసిన్నట్లు చెప్పారు. చిత్తూరు యాసలో సాగే సినిమా అందన్నీ అకట్టుకుంటుందన్నారు. చిత్తూరు జిల్లా ఐరాల మండలం పుత్తరమద్ది గ్రామానికి చెందిన తాను నటించిన మొదటి సినిమాను ఆదరించాలని కోరారు.



## ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు సురక్షితం



**ప్రజాశక్తి-రొంపిచెర్ల:** ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు సురక్షితమని రొంపిచెర్ల వైద్యాధికారి డాక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. బాలింతలు, గర్భిణులకు ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి ఆధ్వర్యంలో పలు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. ఏవైనా అసాధారణ పరిస్థితులు గుర్తిస్తే వెంటనే 108 వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు జరిగితే అన్ని ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కాంతమ్మ, రత్నమ్మ, పంకజాక్షి, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణమస్తుకు ఎంపిక

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** మండలంలోని 41 పంచాయతీలో పదిమంది కల్యాణమస్తుకు ఎంపికైనట్లు ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు మండలంలోని తిమోచపల్లి సచివాలయ పరిధిలో సింధు, సంధ్య, ప్రేమలత కాటప్ప గారి పల్లి సచివాలయంలో స్పందన, కొదలమడుగు శైలజ , నలగంపల్లి భానుప్రియ, తగ్గువారిపల్లి ప్రియాంక, వెలుతురు చేను పూర్ణిమ, జిల్లేడుపల్లి కాంచన, జంబువారిపల్లి నందిని ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఎంపికైన లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలకు నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.

## నిరుపేదలకు ఇంటిపట్టాలు అందించాలి



**ప్రజాశక్తి-పాలసముద్రం:** మండలంలోని కృష్ణతిమ్మాపురం పంచాయతీ బలిజకండ్రిగ సమీపంలోని దాసరి కాలనీ వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు శుక్రవారం తహశీల్దారు బాబుకు విన్నవించారు. దాసరికాలనీ వాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా బలిజకండ్రిగ టిటిడి కల్యాణ మండపం పక్కన కాపురం ఉన్నామని.. ఇంతవరకు ఇంటి పట్టాలు ఇవ్వలేదని వాపోయారు. తాము కాపురం ఉన్న భూమిపై తమకు పట్టా ఉందని కొందరు రాళ్లు నాటుతున్నారని.. తహశీల్దారు సైతం వారికి వత్తాసు పలుకుతున్నారని.. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు.

## విద్యార్థులపై తల్లిదండ్రుల ప్రత్యేకశ్రద్ధ




**ప్రజాశక్తి-సోమల:** పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై ఉన్నత ఆలోచనలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫజురుల్లా కోరారు. శుక్రవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదో తరగతిలో పిల్లలు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలంటే తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఇంటి వద్ద వారిని చదివించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేకంగా తమ పిల్లల విద్యా ప్రమాణాలపై పూర్తిస్థాయిలో తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో రోజూ 'స్పందన'

**ప్రజాశక్తి- సోమల:** మండలంలోని అన్ని సచివాలయాలలో రోజూ స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలని ఎంపీడీవో నాగరాజు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాలలో పనిచేసే ప్రతి ఒక్కరూ విధిగా సమవస్త్రాలు ధరించాలని, ప్రజల వద్ద నుంచి వచ్చే అర్జీలను అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని, బయోమెట్రిక్ కచ్చితంగా సమయపాలన పాటించి వేయాలని, రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు.

## మళ్లీ అరుణమ్మకే ఏఎంసీ ఛైర్మన్ బాధ్యతలు



**ప్రజాశక్తి-సోమల** : సదుం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అరుణమ్మ రెండోసారి నియామక పత్రాలను మంత్రి పెద్దిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఏడాది మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా తనకు బాధ్యతలు అప్పగించారని.. మళ్లీ తనకు అప్పగించి తనపై నమ్మకాన్ని నిలిపిన మంత్రి పెద్దిరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. మంత్రి ఆశయాల మేరకు మండలంలోని రైతుల అభివద్ధి కోసం తన వంతు కషిచేస్తానన్నారు. మాజీ మార్కెట్ ఛైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సోమల, సదుం రైతుల అభివద్ధి కోసం మంత్రి ప్రత్యేక దష్టి సారించి పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా సోమలలో రూ.ఏడు కోట్లతో మార్కెట్ కమిటీ నిర్మాణ పనులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరో రూ.3 కోట్లతో ప్రతిపాదనలు పంపామని.. ప్రస్తుతం రూ.4 కోట్ల ఖర్చుతో షెడ్ల నిర్మాణం, సిమెంట్ రోడ్లు జరిగాయని తెలిపారు. సోమల, సదుం మండలాల్లోని చెక్‌పోస్టుల ద్వారా వ్యవసాయ మార్కెట్ కేంద్రానికి నామమాత్రపు ఆదాయం వస్తుందని.. సీజన్ ప్రారంభమైతే మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. తమ కుటుంబంపై నమ్మకంతో మంత్రి పెద్దిరెడ్డి మళ్లీ రెండోసారి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా తన భార్యను నియమించడం చాలా ఆనందంగా ఉందని.. మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు బాషా మసూద్,, సౌజన్య, సురేంద్ర రెడ్డి, వెంకటరమణ, భారతి, ఎంపీటీసీలు కళ్యాణి, సర్వేశ్వరమ్మ , ఎంపీపీ ఈశ్వరయ్య, జెడ్పీటీసీ కుసుమ కుమారి, వైస్ ఎంపీపీ ప్రభాకర్, మండల స్థాయి అధికారులు అభినందనలు తెలిపారు.

## శ్రీకోటమ్మ దేవస్థానంలో అన్నదానం

**ప్రజాశక్తి-కోట:** కోట పట్టణంలో వెలసియున్న శ్రీకోటమ్మ తల్లి దేవస్థానంలో దాతల దాతత్వంలో అన్న ప్రసాద వినియోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోట గ్రామానికి చెందిన శ్రీ షిరిడి సాయి అక్షయ సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం కోట గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్ మెన్ గా పనిచేస్తున్న కొండూరు అంకయ్య, లక్ష్మి, అభిలాష్ ,అనుపమ, నవీన్ కుమార్, ఈవాన్స్ రాజ్ ఉభయదాతలుగా వ్యవహరించారు.సంప్రదాయం ప్రకారం వారిని సత్కరించారు.

# ప్రకతి వ్యవసాయంతో ఆరోగ్యకర పంటలు



**ప్రజాశక్తి-పలమనేరు:** ప్రకతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలని.. ఆరోగ్యకర పంటలను పండించడమే కాకుండా మంచి దిగుబడులు సైతం అందుతాయని వ్యవసాయ సహాయ సంచాలకులు అన్నపూర్ణాదేవి అన్నారు. శుక్రవారం పలమనేరు వ్యవసాయశాఖ కార్యాలయంలో మండల సలహా కమిటీ సమావేశం ఛైర్మన్ రంగనాథం అధ్యక్షతన వ్యవసాయ అనుబంధ రంగాల పురోగతి పై సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏడీఏ అన్నపూర్ణాదేవి హజరై పలు సూచనలు చేశారు. రైతులందరిలో ఈ-పంట నమోదు, ఈకేవైసీపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల లబ్ధి ప్రతి రైతుకు అందజేయాలని కోరారు. రైతు భరోసా కేంద్రంలో అందుబాటులో ఎరువులు ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ పరికరాల అద్దె కేంద్రాలు మండలంలో రెండు గ్రూపులు మిగిలాయని.. వాటిని 28 ఫిబ్రవరి లోపు వారు కొనుగోలు చేయాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ పప్పుదినుసుల దినోత్సవం పురస్కరించుకుని పప్పుదినుసుల పండించడం.. వాటి ఆవశ్యకతను సభ్యులకు తెలియ జేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సంధ్య, సర్పంచులు అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపీపీ గజేంద్ర, సలహా కమిటి సభ్యులు తిరుమలేషు, మనోజ్ రెడ్డి, మునిరాజులు, నర్సింహారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సెరికల్చర్ ఆఫీసర్ రవినాయిక్, అసిసెంట్ రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

**యాదమరి:** రైతులు సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చని డీఏవో అబిబ్ బాషా, ఏడీఏ మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జంగాలపల్లి సచివాలయ పరిధిలో రబీ పంట నమోదును పరిశీలించారు. ప్రతి రైతు పండించే పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. రైతులు పండించిన పంటలు ఈ క్రాఫ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో మహిళ రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి సలహాలు సూచనలు తెలియజేశారు.ప్రతి రైతు భూసార పరీక్షల ద్వారా రైతులు వారి భూముల స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. వాటికి కావాలసిన పోషకాలు వ్యవసాయ అధికారుల, సూచనలు సలహాలతో అధిక దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. ఆర్.బి.కె సిబ్బంది రైతులు పండించే పంటలను క్షేత్రస్థాయిలో ఆర్ బి కే సిబ్బంది రైతుల పొలాల్లో పర్యటించి చీడపీడలపై, సలహాలు సూచనలు తెలియజేయాలని తెలిపారు. అనంతరం జంగాలపల్లి ఆర్బికే కేంద్రంలో రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చరిత అగ్రికల్చర్ అసిస్టెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

**పెద్దపంజాణి:** చిరుధాన్యాలు తీసుకోవడంతో ఆరోగ్య వంతంగా జీవించవచ్చని.. చిరుధాన్యాలు పండించేందుకు రైతులు ఆసక్తి చూపాలని ఆత్మ జిల్లా వనరుల కేంద్రం అధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. గురువారం సేంద్రియ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో పోషక విలువలు, ఆహారపు అలవాట్లు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఏవో రాఖీబా మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు సురేంద్రరెడ్డి, నాయకులు కష్ణప్ప, వీఏఏ బాలాజీ, వాలంటీర్లు, మహిళా రైతులు పాల్గొన్నారు.





### చిరుధాన్యాల్లో అధిక పోషకాలు

**ప్రజాశక్తి-సోమల:** చిరుధాన్యాల సాగు, పోషక విలువలపై మహిళా రైతులకు, స్వయం ఉపాధి సంఘాల మహిళలకు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఇరికిపెంట రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య రక్షణపై శ్రద్ధ పెరిగినందున చిరుధాన్యాలు రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలను సాగు చేయడంతో అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. సోమల ఏవో సుధాకర్ మాట్లాడుతూ చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చని, సేంద్రియ విధానంలో చిరుధాన్యాలు సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్, మహిళా రైతులు, స్వయం ఉపాధి సంఘ మహిళలు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వాలంటీరు మృతి

**ప్రజాశక్తి-విజయపురం:** జగన్నాధపురం సచివాలయంలో వాలంటీరుగా పనిచేస్తున్న చెంచయ్య(32) శుక్రవారం గుండెపోటుతో మరణించాడు. ఉదయం సచివాలయానికి వచ్చి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లాడు. అనంతరం గుండెపోటు రావడంతో విజయపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గంమధ్యలో చనిపోయినట్లు డాక్టర్ సోమశేఖర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, అధికారులు సంతాపం తెలిపారు.

## అభివృద్ధిలో సైన్సు కీలకం



**ప్రజాశక్తి-సోమల:** ప్రపంచంలోని మానవాళి అభివృద్ధికి సైన్స్ ఎంతో దోహదపడుతోందని విద్యార్థులు సైన్స్ పై ప్రత్యేక దష్టి సారించి పలు రకాల ప్రయోగాలు చేసి నూతన విధానాలను ఆవిష్కరించాలని మండల విద్యాశాఖ అధికారి కేశవ పిళ్లై కోరారు. శుక్రవారం మండలంలోని కందూరు జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వయంగా రూపొందించిన పలు రకాల ప్రయోగాల గురించి తెలుసుకొని వారిని అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలకు పరిసరాలపై అవగాహన



**ప్రజాశక్తి-గూడూరు:** గూడూరు రెండో పట్టణంలోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం పిల్లలకు పాఠ్యపుస్తకాలలోని పాఠాలను బోధించడంతోపాటు వారికి పరిసరాలపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం కూరగాయల మార్కెట్ ను సందర్శించారు. కూరగాయల ఆకృతులు, రంగులు, తినడంతో కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు క్షుణ్ణంగా వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవకోటి నాయుడు, అకడమిక్ కోఆర్డినేటర్ హరికృష్ణ, సునీల్, ప్రైమరీ ఇన్‌ఛార్జి సింధు తదితరులు పాల్గొన్నారు.


## టీడీపీ కార్యకర్త మృతికి నివాళులు

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ :** పట్టణంలోని ఆరేటమ్మ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త ఆరేటయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భాను ప్రకాష్ చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఉద్యోగులకు జీతాలు చెల్లించాలి

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ :** గత ఏడాది కాలంగా ప్రతినెలా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జీతాలు సక్రమంగా అందించడం లేదని, నెల ప్రారంభమై నేటికీ ఇప్పటికే జీతాలు అందక ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారని ఎఫ్ఏపీటీవో ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉపాధ్యాయులు ర్యాలీ చేస్తూ ధర్నా నిర్వహించారు. యూటీఎఫ్ నాయకులు దాసరి మునెయ్య, ఎస్టీయూ పవన్‌కుమార్‌రెడ్డి, ఏపీటీఎఫ్ నరేంద్ర మాట్లాడుతూ ప్రతినెలా మెడికల్ ఖర్చులు, నిత్యావసర ఖర్చులు, కుటుంబ అవసరాలతో పాటు బ్యాంకుల్లో లోన్లు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు



**ప్రజాశక్తి-యాదమరి:** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని.. ఎవరికైనా అందకుంటే సచివాలయాల్లో వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు తెలిపారు. శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కీనాటంపల్లి గ్రామపంచాయతీ లోని కీనాటంపల్లి , కోయూరు, బీసీ కాలనీ, షికారి కాలనీ గ్రామాల్లో పర్యటించారు. ప్రతి గడపనూ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . షికారి కాలనీలో షికారీలకు గత 20 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం వ్యవసాయం చేసుకునేందుకు 32 కుటుంబాలకు డీకేటి భూములు పంపిణీ చేసిందన్నారు. ఆ భూములు ప్రస్తుతం ఆన్లైన్ నందు నమోదు కాకపోవడంతో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఉపాధి హామీ, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, సబ్సిడీ వ్యవసాయ పరికరాలు డ్రిప్ అందడం లేదని..ఆన్లైన్లో లేకపోవడంతో బ్యాంకు లోన్లు ఏది తమకు సక్రమంగా రావడం లేదని ఎమ్మెల్యే దష్టికి వాపోయారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు మాకు అందడం లేదని షికారిలు ఎమ్మెల్యే ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ తహశీల్దారును పిలిచి భూములు ఆన్లైన్లో నమోదుచేసి విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రస్తుతం ఉన్న ఇల్లు అన్ని శిథిలావస్థలో ఉన్నాయని.. ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, వీధిలైట్లు లేకుండా రాత్రుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పక్కా ఇళ్లను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు . నవరత్నాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ బి ధనుంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ , మండల అధ్యక్షుడు సురేష్ , ఉపాధ్యక్షులు హరినారాయణ రెడ్డి రవీంద్ర, మాజీ జెడ్పిటిసి కోనాపల్లి మనోహర్, మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు మనోహర్ రెడ్డి , సర్పంచ్ డేనియల్, సుబ్రహ్మణ్యం, తాసిల్దార్ చిట్టిబాబు, మండల అభివద్ధి అధికారి శివరాజ్, ఎస్సై సుమన్, ఎంఈఓ రుక్మిణి, ఏపీఎం కల్పలత రెడ్డి, ఏపీఓ కవిత, ఏఈలు గుర్రప్ప,జయ చంద్రారెడ్డి, నవీన్, అన్ని శాఖలమండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 49 మంది ఎంపిక

**ప్రజాశక్తి-పుత్తూరు టౌన్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 72 మంది విద్యార్థులు హాజరు కాగా.. 49 మంది ఎంపికైనట్లు కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వీరయ్య తెలిపారు. రేణిగుంట సమీపంలోని టెల్ కంపెనీ, ఎన్‌టీసీపీ కంపెనీ వారు పుత్తూరు డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి సాయిమోహన్, కళాశాల జేపీసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉషారాణి జేపీసీ కుమార్, శ్రీదేవి, కృష్ణ పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



**శ్రీకాళహస్తి :** పట్టణంలోని నల్ల గంగమ్మ గుడి ఆవరణలో శుక్రవారం రాస్, టాటా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆ ఆలయ కమిటీ చైర్మన్ కంఠ రమేష్, యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ హరికష్ణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. సుమారు160 మంది శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. హేమంత్, రెడ్డి కుమారి, డాక్టర్ భార్గవ్, చైతన్య, మెహతాజ్ పాల్గొన్నారు.

# వైభవంగా ఆలయ కుంభాభిషేకం



**ప్రజాశక్తి-పలమనేరు:** పలమనేరు మున్సిపాలిటీలోని గంటావూరుకి సంబంధించిన టెర్రకోట కాలనీలో నూతనంగా నిర్మించబడిన శ్రీ వినాయక స్వామి ఆలయాన్ని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకష్ణ, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ పూజారులు వేద మంత్రాలతో కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు. పెద్దిరెడ్డి మాట్లాడుతూ విఘ్నాలు తొలగించి విజయాలను అందించే ఆ మహా గణపతి ఆశీస్సులతో పలమనేరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అనంతరం టెర్ర కోట కాలనీ వాసులు నిర్మించిన మల్లమాంబ శాలివాహన చక్రవర్తి విగ్రహాలను ఆవిష్కరించి నిర్వాహకులను అభినందించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జానపద కళలు, వారి విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయన వెంట పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పలమనేర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి మురళీకష్ణ, బైరెడ్డిపల్లి ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్లు చాన్మా కమల్ భాషా, కిరణ్ కుమార్ వైసీపీ పట్టణ కన్వీనర్ ఎస్ కే ఎస్ జాఫర్, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు వైసీపీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



**ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ:** లక్ష్మీపురం గిరిజన కాలనీలో ప్రజా ప్రగతి ట్రస్టు కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలన్నారు. బాల్య వివాహాలు చేస్తే రూ.లక్ష జరిమానాతోపాటు రెండేళ్ల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. అనంతరం మహిళా పోలీస్ కాంచన మాట్లాడుతూ అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండి ఇద్దరూ పదో తరగతి పాస్ అయి ఉంటే ప్రభుత్వం పెళ్లికానుక రూ.లక్ష అందిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రగతి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కేవీబీపురం:** రానున్న మహా శివరాత్రి సందర్భంగా ఆలయాలలో బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సునీల్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు జరగడంతో ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారని.. బాలికలకు హోదా, శక్తి , పరిణితి లేకపోవడంతో గృహ హింసకు, లైంగిక వేధింపులకు, సామాజికంగా విడిగా ఉండటం వంటి పరిస్థితులకు గురవుతున్నారని పేర్కొన్నారు.





# మంచినీళ్ల గుంటను సుందరీకరంగా తీర్చిదిద్దుదాం..!



**ప్రజాశక్తి-రేణిగుంట:** చారిత్రాత్మకమైన మంచినీళ్ల గుంటను సుందరీకరంగా తీర్చిదిద్దుతామని వైసీపీ రేణిగుంట ఇన్‌ఛార్జి బియ్యపు పవిత్రరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె తుడా సెక్రెటరీ లక్ష్మీతో కలిసి మంచినీళ్ల గుంట ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్రరెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన మంచినీళ్ల గుంట ప్రాంతం వ్యర్థాలతో అస్తవ్యస్తంగా ఉందని.. ఆ ప్రాంతం అభివద్ధి చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారన్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మంచినీళ్ల గుంట ప్రాంతాన్ని పరిశీలించి అభివద్ధి పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాలతో మంచినీళ్ల గుంట ప్రాంతాన్ని పరిశీలించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండలాధ్యక్షుడు, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, సర్పంచ్ నగేషం, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, వైస్ ఎంపీపీ సుజాత, మండల కో-ఆప్షన్ సభ్యులు సుభాన్ రాజా, ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, వార్డ్ మెంబర్లు రసూల్, ఇన్బనాధన్, ఈశ్వరి, గురవరాజు పల్లి రహీం, రామ్మోహన్, మల్లి రెడ్డి, మర్రిమంద మస్తాన్, ఈశ్వర్, అధికారులు ఎంపీడీవో హరిబాబు, పంచాయతీ సెక్రెటరీ విజయభాస్కర్, సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో ఆకాష్‌బైజూస్ విద్యార్థి ప్రతిభ



**ప్రజాశక్తి -తిరుపతి సిటీ:** తిరుపతిలోని ఆకాష్ బైజూస్ విద్యార్థి గణేష్ సాయి ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జెఈఈ) మెయిన్ 2023 తొలి సీజన్‌లో 99.75 పర్సంటైల్ సాధించాడని ఆ సంస్థ రీజినల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా తెలిపారు. ప్రపంచంలో అత్యంత కఠినమైన ప్రవేశ పరీక్షగా భావిస్తోన్న ఐఐటీ జెఈఈలో విజయం సాధించేందుకు గణేష్ ఆకాష్ బైజూస్ ఇనిస్టిట్యూట్‌లో క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్‌లో చేరాడు. కాన్సెప్ట్‌లను అర్థం చేసుకోవడంలో తాము పడిన కష్టం, లెర్నింగ్ షెడ్యూల్స్‌కు కట్టుబడి ఉండటమే టాప్ పర్సంటైల్ సాధించిన ఎలైట్ జాబితాలో చోటు సంపాదించుకోవడానికి కారణంగా గణేష్ అభివర్ణించాడు. "ఆకాష్ ఇనిస్టిట్యూట్‌కు నేను ధన్యవాదములు చెబుతున్నాము. వారు నాకు అన్ని విధాలుగా సహాయపడ్డారు. కంటెంట్, కోచింగ్ పరంగా వారి తోడ్పాటు లేకుండా అతి తక్కువ సమయంలో విభిన్న బోధనాంశాలలో నేను ఎన్నో కాన్సెప్ట్‌లను ఒడిసిపట్టలేను"అని అన్నాడు. గణేష్‌ను అభినందించిన ఆకాష్ బైజూస్ రీజనల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా మాట్లాడుతూ జెఈఈ మెయిన్ 2023 కోసం దేశవ్యాప్తంగా 8.6 లక్షల మంది విద్యార్థులు నమోదు చేసుకున్నారు. పర్సంటైల్ టాపర్‌గా అతను సాధించిన విజయం , అతను పడిన కష్టం, అంకితభావం, అతని తల్లిదండ్రులు అందించిన మద్దతు గురించి ఎంతో వెల్లడిస్తుంది. భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాము" అని అన్నారు.